# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 305 పేజీలు - 6 బుధవారం 25 సెప్టెంబర్ 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




## మూసీ నిర్వాసితులకు డబుల్ ఇళ్లు

**జీవో విడుదల చేసిన ప్రభుత్వం నిర్మాణాలకు నష్టపరిహారం చెల్లింపు అధికారులతో సిఎం రేవంత్ సమిక్ష**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 24:** హైదరాబాద్ మూసీ అభివృద్ధి ప్రాజెక్టులో నిర్వాసితులకు 16,002 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూసీలో 10,200 మంది నిర్వాసితులు కానున్నట్లు ఇప్పటికే అధికారులు గుర్తించారు. బుధవారం ఇంటింటికి వెళ్లి ఇళ్ల కేటాయింపు వివరాలను నిర్వాసితులకు తెలియజేయనున్నారు. మరోవైపు రివర్ బెడ్ ఆక్రమణలో ఉన్న 1,600 ఇళ్లను అధికారులు తొలగించనున్నారు. మూసీ బఫర్ జోన్‌లో నివసించే వ్యక్తులు, నిర్మాణాలకు పరిహారం చెల్లించనున్నారు. ఈ క్రమంలో చెరువులు, నాలాల ఆక్రమణల తొలగింపుపై సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, మెట్రో రైలుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ఆక్రమిత చెరువులు, నాలాలతోపాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసించే పేదల వివరాలు సేకరించాలని, వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు లేదా ప్రత్యామ్నాయం

వివరాలు 2లో

## సనాతన ధర్మాన్ని ఎవ్వరూ కించపరచరాదు

**- పవన్ వ్యాఖ్యలకు కేంద్రమంత్రి బండి మద్దతు**



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 24:** సనాతన ధర్మంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఇంద్రకీలాద్రిపై ఈరోజు ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం బాగుండాలి అని పాటుపడుతున్నాం మేం.. సెక్యులరిజం అన్ని వైపుల నుంచి రావాలి అన్నారు పవన్ కల్యాణ్. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శక్తిమంతమైన మాటలు మాట్లాడారని, సంపూర్ణంగా ఆయనకు మద్దతుగా నిలుస్తానని బండి సంజయ్ పేర్కొన్నారు. ' ఎవరైనా సనాతన ధర్మాన్ని చెడగొట్టడానికి ప్రయత్నిస్తే, హిందువుల మందరం న్యాయబద్ధంగా గళం విప్పుదాం. సెక్యులరిజం అనేది రెండు వైపుల ఉండాలి? సెక్యులరిజం పేరుతో ఒకరు విలాసాలను అనుభవిస్తుంటే, మేము దెబ్బలు తింటూ కూర్చుంటామని ఆశిస్తే అది జరగదు. మేము మౌనంగా ఉండం.' ఈ మేరకు ఎక్స్ వేదికగా బండి సంజయ్ స్పందించారు. 'పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్. ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే' అని రాశారు.

## హైడ్రా కూల్చివేతల్లో సామాన్యులే సమిధలు



- సిఎం సోదరుడికి మాత్రం మినహాయింపులు
- కోర్టు నుంచి స్టే తెచ్చుకునేలా వెసలుబాటు
- ఇంటింటికి వెళ్ళి కండువాలు కప్పి చేర్చుకోలేదా
- ఎమ్మెల్యే గాంధీని మావాడు అంటూ ఇంకా బుకాయింపులా
- పార్టీ సమావేశంలో మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 24:** హైడ్రా అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి టార్గెట్‌గా చేసుకుని కేటీఆర్ కామెంట్స్ చేశారు. వారికి కోర్టుకు వెళ్లేలాగా పరిస్థితి కల్పించి సామాన్యుల ఇళ్లు మాత్రం కూల్చేస్తున్నారని మండిపడ్డారు. ఎల్‌కేజీ చదివే వేదశ్రీకి తన పుస్తకాలు తీసుకునే సమయం కూడా ఇవ్వలేదు.. 50 ఏళ్ళ కస్తూరి బాయి తన జీవనాధారమైన చెప్పుల దుకాణం కోల్పోయింది.. 72 గంటల క్రితం కొన్న ఇల్లు నేల మట్టమైంది.. వారం ముందు గృహప్రవేశం చేసుకున్న ఇల్లు, అన్ని కాగితాలు ఉన్నా .. పేక మేడలా కూల్చివేయబడింది.. తిరుపతి రెడ్డి గారు.. క్షణం కూడా సమయం ఇచ్చే ప్రసక్తే లేదన్న హైడ్రా.. మీ విషయంలో నోరు మెదపలేదు.. వాల్టా అనుకుంటా.. ఏకంగా మీకు 30 రోజుల టైం ఇచ్చింది.. కోర్టులో స్టే సంపాదించుకున్నారు.. ప్రస్తుతం జరుగుతున్న కూల్చివేతల రావణకాష్టంలో మట్టి కూడా అంటనిది బహుశా మీకు మాత్రమేనా.. బుల్‌డోజర్ల కింద నలిగిపోతున్న సామాన్యులకు ఆ కిటుకేదో చెప్పండని అంటూ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. అలాగే రాష్ట్ర శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో

వివరాలు 2లో

## ఔటర్ దాటుతున్న హైడ్రా చర్యలు

- సమీప చెరువుల రక్షణకు ప్రణాళిక
- క్షేత్రస్థాయి పరిశీలనతో ఆక్రమణదారులకు దడ



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 24:** హైదరాబాద్‌తో పాటు నగరంతోపాటు నగరం చుట్టూ ఉన్న చెరువుల సంరక్షణపై హైడ్రా పక్కా ప్రణాళికను సిద్ధం చేస్తోంది. కొన్ని తటాకాల విషయంలో అధికారులు హద్దులు మార్చినట్లు, తప్పుడు పత్రాలు సృష్టించినట్లు హైడ్రా విచారణలో తేలింది. వాటిని చట్టపరంగా ఎదుర్కొనేందుకు కమిషనర్ రంగనాథ్ కేంద్ర ప్రభుత్వ సంస్థ సాయం తీసుకోబోతున్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్

వివరాలు 2లో

## రాజ్యసభ సభ్యత్వానికి ఆర్. కృష్ణయ్య రాజీనామా...

2లో



## పవన్ ప్రాయశ్చిత్త దీక్ష..

**విజయవాడ దుర్గమ్మ ఆలయ మెట్లు శుభ్రం చేసిన డిప్యూటీ సీఎం**



2లో

కర్నాటక సిఎం సిద్దరామయ్యకు

## హైకోర్టులో చుక్కెదురు

**- ముడా విచారణపై గవర్నర్ నిర్ణయానికి సమర్థన**



**తొలి అక్షరం/బెంగుళూరు,సెప్టెంబర్ 24:** కర్నాటక సీఎం సిద్ధరామయ్యకు.. హైకోర్టులో చుక్కెదురైంది. ముడా స్కామ్‌లో సీఎంను విచారించాలని గవర్నర్ థావర్ చాంద్ గెహ్లాట్ చేసిన నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సిద్ధరామయ్య కోర్టును ఆశ్రయించారు. జస్టిస్ ఎం నాగప్రసన్న నేతృత్వంలోని బెంచ్ ఈ కేసులో తీర్పును ఇచ్చింది. గవర్నర్ గెహ్లాట్ వ్యక్తిగత నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నదని, ఆయన పూర్తిగా మెదడు పెట్టి ఈ నిర్ణయం తీసుకున్నట్లు జస్టిస్ నాగప్రసన్న తెలిపారు. అందుకే సీఎంను ప్రాసిక్యూట్ చేయాలని గవర్నర్ తీసుకున్న నిర్ణయంలో ఎటువంటి లోపం లేదని హైకోర్టు తెలిపింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో సుమారు 14 సైట్లను అక్రమ రీతిలో సీఎం సిద్దరామయ్య భార్యకు అప్పగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ కేసులో సీఎం సిద్దును విచారించాలని గవర్న్ గెహ్లాట్ ఆదేశాలు ఇచ్చారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ ప్రకారం, భారతీయ నాగరిక సురక్షా సంహితలోని సెక్షన్ 218 ప్రకారం.. సీఎంను విచారించే అవకాశాలు ఉన్నట్లు గవర్నర్ తన ఆదేశాల్లో తెలిపారు. సిద్దరామయ్య తరపున ప్రముఖ న్యాయవాది అభిషేక్ మనూ సింఘ్వీ, ప్రొఫసర్ రవివర్మ కుమార్ వాదించారు. ఇక గవర్నర్ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అడ్వకేట్ జనరల్ శశి కిరణ్ షెట్టి తమ వాదనలు వినిపించారు.

## పారాలింపిక్ పతక విజేత దీప్తికి రూ.కోటి.. చెక్ అందజేసిన సీఎం



2లో

## ములుగు మున్సిపల్ బిల్లును ఆమోదించండి



## పారాలింపిక్ పతక విజేత దీప్తికి రూ.కోటీ.. చెక్ అందజేసిన సీఎం



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 24:** పారాలింపిక్స్‌లో 400 మీటర్ల రేస్ లో కాంస్య పతకం సాధించిన దీప్తి జీవన్‌జీకి రూ.కోటి నగదు ప్రోత్సాహకం, ఆమె కోచ్ నాగపురి రమేష్‌కు రూ.10 లక్షలు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అందజేసింది. చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజేశారు. పారాలింపిక్స్‌లో 400 మీటర్ల రేసులో కాంస్య పతకం సాధించిన దీప్తి జీవన్‌జీకి రూ.కోటి నగదు బహుమతి, వరంగల్ లో 500 గజాల స్థలం, ఆమె కోచ్ కు రూ.10లక్షలు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈరోజు దీప్తి జీవన్‌జీ, కోచ్‌లకు చెక్కులను అందజేశారు. రాష్ట్రానికి కీర్తి తెచ్చే క్రీడాకారులకు గతంలో లేనటువంటి ప్రోత్సాహకాలు అందజేస్తాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.కాగా, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె.శివసేనారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాట్ చైర్మన్ శివసేనారెడ్డి, క్రీడాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## పసిబిడ్డల లైంగిక దాడులపై సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు!



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 24:** బడులకు వెళ్లే పసిబిడ్డలపై లైంగిక ఆకృత్యాలు అధిక మవుతున్న పరిస్థితుల్లో సర్వోన్నంత న్యాయస్థానం చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. చిన్నారులతో చిత్రకరించిన అశ్లీల దృశ్యాలను చూడడం వాటిని డౌన్లోడ్ చేయడమే కాదు వాటిని కలిగి ఉన్న పోక్సో ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ చట్టం కింద నేరం అవుతు ందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. అలాగే, చైల్డ్ పోర్నోగ్రఫీ అనే మాటలను కోర్టు ఆదేశాల్లో కానీ, తీర్పు ప్రకటనల్లో కానీ ఉపయోగించకూడదని కూడా భారత అత్యున్నత న్యాయస్థానం దేశంలోని అన్ని కోర్టులకు సూచించింది. చిన్నపిల్లలున్న అడల్ట్ వీడియోలను చూడడం పోక్సో నేరం కిందకు రాదని మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు సోమవారం నాడు తోసిపుచ్చింది. చైల్డ్ పోర్నోగ్రఫీని వ్యక్తిగతగా చూడడం నేరం కాదని ప్రకటించడం ద్వారా మద్రాసు హైకోర్టు దారుణమైన తప్పు చేసిందని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది.

## ములుగు మున్సిపల్ బిల్లును ఆమోదించండి

**- గవర్నర్‌ను కలిసి విన్నవించిన మంత్రి సీతక్క**

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 24:** ములుగు మున్సిపాలిటీ బిల్లును తక్షణం ఆమోదించాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రి సీతక్క కోరారు. గత ప్రభుత్వ హయాంలోనే దీనిని మున్సిపాలిటీగా చేశారని గుర్తు చేశారు. ఈ మేరకు మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో మంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా మారుస్తూ 2022లో అసెంబ్లీ పాస్ చేసిన బిల్లుకు ఆమోద ముద్ర వేయాలని గవర్నర్‌కు సీతక్క వినతి పత్రం సమర్పించారు. సాంకేతికపరమైన చిక్కులతో ములుగు మున్సిపాలిటీ బిల్లు ఇంతకాలం పెండింగ్‌లోనే ఉండిపోయిన విషయం తెలిసిందే. గత ప్రభుత్వ తప్పిదాలతో మున్సిపాలిటీకి ములుగు నోచుకోని పరిస్థితి. తెలంగాణ మున్సిపల్ చట్ట సవరణ బిల్లులోనే ములుగు మున్సిపాలిటీ అంశాన్ని గత ప్రభుత్వం చేర్చింది. అదే బిల్లులో జీహెచ్‌ఎంసీ చట్టానికి సవరణలు ప్రతిపా దించింది గత సర్కార్. దీంతో ములుగు మున్సిపాలిటీ బిల్లు గందరగోళంగా మారిపోయింది. సభ్యుల గందరగోళం నడుమ 2022లో బిల్లును అప్పటి ప్రభుత్వం పాస్ చేసింది. అయితే న్యాయపరమైన, సాంకేతికపరమైన అంశాల నేపథ్యంలో బిల్లును గత గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్ రాష్ట్రపతి ఆమోదానికి పంపించారు. దీంతో ములుగు మున్సిపాలిటీ బిల్లు పెండింగ్ లోనే ఉండిపోయింది. ఈ క్రమంలో బిల్లు వివరాలు గవర్నర్‌కు అందజేసిన మంత్రి సీతక్క.. ములుగుకు మున్సిపా లిటీ హోదా కల్పించే బిల్లుకు ఆమోద ముద్ర వేయాలని విజ్ఞప్తి చేశారు.



# రాజ్యసభ సభ్యత్వానికి ఆర్. కృష్ణయ్య రాజీనామా...

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 24:** ఏపీలో అధికారం కోల్పోయిన వైసీపీకి మరో షాక్ తగిలింది. వైసీపీ నుంచి రాజ్యసభ ఎంపీగా ఉన్న ఆర్.కృష్ణయ్య తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజ్యసభ చైర్మన్ ఆయన రాజీనామాను ఆమోదించారు. కృష్ణయ్య రాజీనామాతో ఏపీ నుంచి రాజ్యసభ స్థానం ఖాళీ అయింది. బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకే రాజీనామా చేశానని ఆర్.కృష్ణయ్య చెప్పారు. 100 బీసీ సంఘాలతో చర్చించిన తర్వాతే రాజీనామా నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. ఏపీ నుంచి ఒక స్థానం ఖాళీ అయినట్లు రాజ్యసభ కార్యాలయం నుంచి బులిటెన్ విడుదల చేశారు.తెలంగాణలోని వికారాబాద్ జిల్లాకు చెందిన ఆర్.కృష్ణయ్య 2014లో ఎల్బీనగర్ నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచారు. గత 35 ఏళ్లుగా బీసీ ఉద్యమ నేతగా కీలక పాత్ర పోషించారు. ఇదిలా ఉండగా.. ఏపీలో 2024లో అధికారం కోల్పోయిన వైసీపీకి ఇటీవల షాకుల మీద షాకులు తగులుతున్నాయి. బాలినేని శ్రీనివాసరెడ్డి, సామినేని ఉదయభాను వైసీపీకి ఇటీవల గుడ్ బై చెప్పి జనసేనలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే ఈ ఇద్దరూ పవన్తో భేటీ అయ్యారు. తాజాగా రాజ్యసభ సభ్యత్వానికి ఆర్.కృష్ణయ్య కూడా రాజీనామా చేయడంతో వైసీపీలో కలకలం చెలరేగింది.2022లో ఏపీలో వైసీపీ అధికారంలో ఉండగా ఆర్.కృష్ణయ్య రాజ్యసభకు ఎన్నిక కావడం గమనార్హం. రాజ్యసభ ఎంపీగా ఆయన పదవీ కాలం సుమారు నాలుగేళ్లు ఉన్నప్పటికీ ఆయన రాజీనామా చేశారు. ఆర్.కృష్ణయ్య రాజకీయంగా కూడా కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వైసీపీ నుంచి రాజ్యసభ



ఎంపీలుగా ఎన్నికైన మోపిదేవి, బీద మస్తాన్ రావు కూడా ఇప్పటికే రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే

## మూసీ నిర్వాసితులకు డబుల్ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

చూపించాలని ఆదేశించారు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలకు గురి కాకుండా పర్యవేక్షించేందుకు చెరువుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మూసీ ఒడ్డున కూల్చివేతలకు ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ షురూ చేసింది. యాక్షన్ ప్లాన్ పై సమీక్షలో ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ అమ్రపాలి పలువురు అధికారులు భేటీ అయ్యారు. మూసీపై 13వేల అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. మూసీ నివాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. మూసీని ఆక్రమించి ఉన్న నిర్మాణాల తొలగింపు బాధ్యత హైడ్రాకు అప్పగించింది.కూల్చివేతల సందర్భంగా నివాసితులు నుంచి వ్యతిరేకత రాకుండా ముందస్తు కార్యాచరణ చేపట్టింది అధికార యంత్రాంగం. ప్రభుత్వం పూర్తి స్థాయి భరోసా కల్పించిన తర్వాత.. హైడ్రా బుల్డోజర్లు రంగంలోకి దిగనున్నాయి. కాగా.. నగరంలో అక్రమ కట్టడాల కూల్చివేతలే లక్ష్యంగా హైడ్రా దూసుకెళ్తోంది. ఇప్పటికే పలుచోట్ల అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది.

## రేవంత్‌కు ఓటుకు నోటు కేసు చిక్కులు

**- 16న హాజరు కావాలంటూ ఇడి కోర్టు తాఖీదు**

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 24:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓటుకు నోటు కేసులు చిక్కులు తప్పేలా లేవు. ఈ కేసులో పెద్ద ఎత్తున అక్రమ నగదు చెలామణి జరిగిందని ఈడీ నమోదు చేసిన కేసులో ఆయనకు సమన్లు జారీ అయ్యాయి. వచ్చే నెల పదహారో తేదీన కోర్టు ఎదుట హాజరు కావాలని రేవంత్ రెడ్డి సహా నిందితులందరికీ నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో విచారణకు నిందితులు అందరూ డుమ్మా కొడుతున్నారు. మంగళవారం జరిగిన వాయిదాకు కేవలం మత్తయ్య మాత్రమే హాజరయ్యారు. దీంతో కోర్టు నిందితలందరూ విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి ఓటు వేయాలని కోరుతూ తెలగుదేశం పార్టీలో ఉన్నప్పుడు నామినేటెడ్ ఎమ్మెల్సీగా ఉన్న స్టీఫెన్‌సన్‌కు డబ్బులు ఎర చూపారని తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఆ కేసులో ఆయన చాలా రోజు పాటు జైల్లో ఉండి బెయిల్ తెచ్చుకున్నారు. అలా డబ్బులు ఎర చూపిన సమయంలో రూ. యాభై లక్షలు రేవంత్ దగ్గర బ్యాగులో ఉన్నాయి. దీంతో నగదు అక్రమ చెలామణి చేశారని ఏసీబీ ఈడీకి కేసు రిఫర్ చేసింది. ఈ అంశంపై ఈడీ కూడా కేసు నమోదు చేసింది. ఏసీబీ నోదు చేసిన కేసులో విచారణ జరుగుతోంది. రేవంత్ రెడ్డి సీఎం అయినందున ఆ కేసును ఇతర రాష్ట్రాలకు బదిలీ చేయాలని బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి వేసిన పిటిషన్ ను ఇటీవల సుప్రీంకోర్టు తిరస్కరించింది. అయితే ఈ కేసు దర్యాప్తు, విచారణ విషయంలో రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోకూడదని స్పష్టం చేసింది. ఇదే కేసులలో ఈడీ దాఖలు చేసిన కేసులో విచారణ నెమ్మదిగా సాగుతోంది. కోర్టుకు నిందితులు సరిగ్గా హాజరు కావడం లేదు. ఈ కేసులో మధ్యవర్తిగా వ్యవహరించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న క్రైస్తవ మత ప్రచారకర్త జెరూసలేం మత్తయ్య మాత్రం అటు ఏసీబీ కేసులోనూ.. ఇటు ఈడీ కేసులోనూ రెగ్యులర్ కోర్టుకు హాజరవుతున్నారు. ఇతరులు ఎవరూ హాజరు కాకుండా..హాజరు మినహాయింపు పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. దీంతో కోర్టు వచ్చే నెల పదహారో తేదీన నిందితులు అందరూ కోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సీఎం పొజిషన్‌లో ఉన్నందున కోర్టుకు హాజరవుతారా లేదా అన్న దానిపై సస్పెన్స్ నెలకొంది. ఆయన తరపున లాయర్ హాజరయ్యేలా ఈడీ కోర్టులోనో లేకపోతే హైకోర్టులోనే పిటిషన్ వేసే ఆలోచన చేస్తున్నట్లుగా ఉంది. గతంలో ఏపీ సీఎంగా జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు ఆయనపై నమోదైన సీబీఐ, ఈడీ కేసుల్లో కూడా కోర్టుకు హాజరు కాలేదు. సీఎం బాధ్యతల కారణంగా ఆయన మినహాయింపు కోరుకున్నారు.

## వరంగల్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ

**- ఆక్రమణలకు గురైన ప్రభుత్వ స్థలాల స్వాధీనానికి యత్నం**

**- మీడియా సమావేశంలో మంత్రి కొండా సురేఖ**



**తొలి అక్షరం/వరంగల్,సెప్టెంబర్ 24:** హైదరాబాద్ తరువాత వరంగల్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి పెట్టారని మంత్రి కొండా సురేఖా తెలిపారు. వరంగల్‌లో మంత్రి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు కౌన్సిల్లో తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. విపక్ష కార్పొరేటర్లకు కూడా నిధులు అందరితో సమానంగా కౌన్సిల్లో మాట్లాడడానికి సమయం కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. నగరంలో ఆక్రమణలకు గురైనా ప్రభుత్వ స్థలాలను గుర్తించి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకునే విధంగా తీర్మానం చేశారని మంత్రి కొండా సురేఖా తెలిపారు. వరంగల్ నగరంలో అన్ని చెరువులపై అభివృద్ధి దిశగా తీర్మాణం చేశామన్నారు. మరోవైపు.. నయీంనగర్ నాల బ్రిడ్జితో ముంపు ప్రాంతవాసుల కష్టాలు తీర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని మంత్రి చెప్పారు. అలాగే.. ఎయిర్‌పోర్టు నిర్మాణానికి తీర్మానం చేసుకున్నామని తెలిపారు. కాళోజీ కళా క్షేత్రంపై గత ప్రభుత్వం చిన్న చూపు చూసింది.. ముఖ్యమంత్రి రేవంత్ చొరవతో ప్రత్యేక ఫండ్స్ తీసుకొచ్చామని మంత్రి కొండా సురేఖా తెలిపారు. అంతేకాకుండా.. వర్షా కాలంలో ప్రబలుతున్న రోగాలపై ప్రత్యేక టీం ఏర్పాటు చేసాం.. విద్య, వైద్యం, అభివృద్ధి సంక్షేమాలపై రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ముందు కెళు తున్నామని అన్నారు. గత పాలకుల విమర్శలు తాము పట్టించుకోమని.. తమ పని తాము చేసుకుంటూ పోతున్నామని మంత్రి చెప్పారు. లక్షల కోట్లు మింగిన బీఆర్ఎస్ ప్రభుత్వం.. తమకు అప్పుల కుప్పతో ప్రభుత్వాన్ని కాంగ్రెస్ చేతిలో పెట్టిందని పేర్కొన్నారు. ఇదే కాకుండా.. ప్రతి నెలా ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలను సకాలంలో ఇస్తున్నాం.. ఎక్కడా తగ్గకుండా ప్రతిచోట సంక్షేమ పథకాలను జనాలకు అందిస్తున్నాం.. గత ప్రభుత్వంలో గుట్టలు గుట్టలుగా ఉన్న సీఎం హెల్త్ రిలీఫ్ ఫండ్ తమ ప్రభుత్వంలో క్లియర్ చేస్తున్నామని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకోవడం.. దాచుకోవడమే తప్ప ఏమీ చేయలేదని మంత్రి విమర్శించారు.

## హైడ్రా కూల్చివేతల్లో సామాన్యులే సమిధలు

(మొదటి పేజీ తరువాయి)

ధ్వజమెత్తారు. 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటింటికి వెళ్లి కాళ్లు మొక్కి కండువాలు కప్పిన సన్నాసి వెధవ ఎవడు..? అని శ్రీధర్ బాబును కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. చెరువు నిండితే కప్పలన్నీ వస్తాయని సామెత ఉండేది.. మనం ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాం.. అధికారంలో లేం.. మీ ఎమ్మెల్యే జంపు కొట్టిండు. కానీ ఇవాళ 150 మందితో సమావేశం అనుకుంటే.. వెయ్యి మందికిపైగా వచ్చారంటే శేరిలింగంపల్లి పోరాట స్ఫూర్తికి వందనం చేస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు. త్వరలోనే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉప ఎన్నిక వస్తుంది. బరాబర్ మళ్లీ ప్రజలు బుద్ధి చెబుతారు. అరికెపూడి గాంధీకి పార్టీ ఏం అన్యాయం చేసింది. ఎందుకు పోయా వంటే సమాధానం లేదు. మంత్రి శ్రీధర్ అతి తెలివిగా మాట్లాడుతుండు. ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్లాడుకొని మమ్మల్ని అంటున్నరని అంటుండు. నేను ఒక్కటే అడుగుతున్నా శ్రీధర్ బాబును.. అతి తెలివి ప్రదర్శిస్తున్న మంత్రి గారూ.. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే మావోడు కాదు.. మీ వోడు అంటు న్నవ్.. కొద్దిసేపు నీవు అంటున్నది నిజమే అనుకుందాం.. మరి ఆయనకు కండువా కప్పిన సన్నాసి వెధవ ఎవరు..? బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కడియం, సీనియర్ నేత కే కేశవరావు ఇంటికి వెళ్లి కాళ్లు మొక్కి కండువాలు కప్పిన దౌర్భాగ్యుడు, సన్నాసి వెధవ ఎవడు..? చెప్పు శ్రీధర్ బాబు దమ్ముంటే. చెప్పుకునేందుకు కొంత సిగ్గుమానం ఉండాలి అని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

## ఔటర్ దాటుతున్న హైడ్రా చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్ఆర్ఎస్‌సీ నుంచి 45 ఏళ్ల నాటి ఉపగ్రహ చిత్రాలను సేకరించేందుకు సిద్ధమయ్యారు. హైడ్రా, ఎన్ఆర్ఎస్‌సీ మధ్య త్వరలో ఒప్పందం జరగనుంది. ఇప్పుడు వెనకడుగు వేస్తే.. నగరంలో మిగిలిన అరకొర చెరువులు కూడా కబ్జా అవుతాయని, యుద్ధప్రాతిపదికన వాటిని రక్షించాల్సిన అవసరం ఉందని హైడ్రా భావిస్తోంది. లక్ష్యం నెరవేరే వరకు వెనకడుగు ఉండదని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.సరైన ఆధారాలతో కూల్చివేతలు చేపట్టినప్పుడే పనులు లక్ష్యం ప్రకారం కొనసాగుతాయని హైడ్రా భావిస్తోంది. ఇటీవల కమిషనర్ రంగనాథ్ బాలానగర్‌లోని ఎన్ఆర్ఎస్‌సీ కేంద్రాన్ని సందర్శించారు. శాస్త్రవేత్తలతో హైడ్రా కార్యక్రమాలను పంచుకున్నారు. చెరువుల రక్షణకు సాయం కావాలని అడిగారు. అధికారికంగా చెరువుల హద్దులను నిర్ణయించి, స్పష్టమైన పటాలను ఇవ్వాలని కోరారు. కొందరు అధికారులు ఎఫ్‌టీఎల్ హద్దులను మార్చినట్లు తెలుస్తోంది. అలాంటి సందర్భాల్లో ఎన్ఆర్ఎస్‌సీ పటాలు ఉపయోగపడతాయి. అధికారికంగా వాటిని కొనుగోలు చేస్తామని, త్వరగా ఏర్పాటు చేయాలని శాస్త్రవేత్తలను కోరాం అని రంగనాథ్ వివరించారు. ఎన్ఆర్ఎస్‌సీ సంస్థ ఇప్పటికే హైడ్రా అభ్యర్థన మేరకు 56 చెరువుల పటాలను అందజేసింది. 1979-2023 ఏళ్ల మధ్య చెరువులు ఏ విధంగా ఆక్రమణకు గురయ్యాయో చిత్రాలతో సహా వివరించింది. అనేక తటాకాలు కొన్ని రోజుల్లో కనుమరుగవుతాయని చెప్పడమే వాటి ఉద్దేశం. ఆయా పటాలను మరింత పక్కాగా రూపొందించి, హద్దులను నిర్ణయించాలని తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశోధన సంస్థను కోరడం గమనార్హం. ఉపగ్రహ చిత్రాల ఆధారంగా గతంలో ఉన్న చెరువులు నాలాలు గుర్తించి త్వరగా చర్యలు చేపట్టబోతున్నారు.చెరువుల రక్షణపై మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోబోతున్నారు.

## పవన్ ప్రాయశ్చిత్త దీక్ష..

**- విజయవాడ దుర్గమ్మ ఆలయ మెట్లు శుభ్రం చేసిన డిప్యూటీ సీఎం**

**తొలి అక్షరం/విజయవాడసెప్టెంబర్ 24:** తిరుమల లడ్డూ కల్తీపై క్షమించమంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్నారు. ఇందులో భాగంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గ ఆలయంలో ఆయన శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ అధికారులు పవన్‌కు స్వాగతం పలికారు. తర్వాత ఆలయం వద్ద మెట్లను ఆయన శుభ్రం చేశారు.తిరుమల లడ్డూ అపవిత్రమైం దన్న వార్తల మధ్య.. మొదట్లోనే తప్పును గుర్తించలేకపోయాను క్షమించు స్వామీ అంటూ పవన్ కల్యాణ్ దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. 11 రోజుల దీక్ష తర్వాత తిరుమల శ్రీవారిని దర్శించుకుని దీక్షను విరమించ నున్నారు. ఇందులో భాగంగా వచ్చే నెల 1న అలిపిరి మెట్ల మార్గం ద్వారా తిరుమలకు చేరుకుంటారు. 2వ తేదీన శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రాయశ్చిత దీక్ష విరమిస్తారు. అక్టోబర్ 3న తిరుపతిలో వారాహి సభ నిర్వహించనున్నారు.



## మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం ఇది

- అర్హులకు అన్ని సంక్షేమ పథకాలు అందిస్తాం
- నాడు కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన రేషన్ కార్డు లు నేడు మళ్ళీ కాంగ్రెస్ హయాంలోనే..
- డిజిటల్ హెల్త్ కార్డు,రేషన్ కార్డుల పంపిణికి రంగం సిద్ధం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్24:** కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతిమాట, ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే తిరుతామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజిపేట 47వ డివిజన్ బాలాజీ నగర్, భవాని నగర్ లలో రూ.40లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.డివిజన్ లలో ప్రతి వార్డులలో రోడ్ల నిర్మాణం,సైడ్ డ్రైన్ ల నిర్మాణం పనులు చెప్పాడుతామని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. మంజూరు చేసిన పనులను నిర్ణత సమయంలో పూర్తి నాణ్యత ప్రమాణాలు అమలుచేస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డు లు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచమని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను, డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు.ప్రతి నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు.డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్నీ గుర్తు చేశారు.**కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిని:** 47వ డివిజన్ అభివృద్ధి పర్యటనలో భాగంగా శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడపిల్లల పెళ్లికి సహాయకంగా అందిస్తున్న కళ్యాణ లక్ష్మీ/షాది ముబారక్ చెక్కులను స్థానిక డివిజన్ కీ చెందిన బద్వాత్ చిన్న, ఎడ్ల రామకృష్ణ, షేక్ ఆఫ్జల్ పాషా లకు రూ.300,348 ల విలువ గల చెక్కులను 3మంది లబ్ధిదారులకు అందించారు.రానున్న రోజుల్లో కళ్యాణ లక్ష్మీ, సిఎంఆర్ ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటికి వచ్చి అందజేయడం జరుగతుందని తెలిపారు.**జూబ్లీ మార్కెట్ సందర్శన:**కాజిపేట పరిధిలోని జూబ్లీ మార్కెట్ పరిసర ప్రాంతాలను సందర్శించారు.మార్కెట్ ఆవరణ సువిషాలంగా ఉన్నప్పటికీ చిరు వ్యాపారాలు రహదారి వేంట దుకాణాలను ఏర్పాటు చేయడం వలన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని వెంటనే సమస్య పరిసలష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుమారస్వామిని పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు


**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 24 :** హనుమకొండ సుబేదారి లోని ప్రైవేట్ హాస్పిటల్ నందు హాసన్ పర్తి మండల పరిధిలోని మడిపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ చిర్ర విజయ్ తండ్రి చిర్ర కుమారస్వామి అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా మంగళవారం విశ్రాంత ఐపీఎస్ అధికారి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాస్పిటల్ కి వెళ్లి అతని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పులి అనిల్ కుమార్, కర్ర హరీష్ రెడ్డి తోపాటు తదితరులు ఉన్నారు.



# సనాతన ధర్మ రక్షణ కోసం ప్రత్యేక బోర్డుని ఏర్పాటు చేయాలి

- తిరుపతి ప్రసాదం కల్తీపై కఠిన చర్యలు తీసుకోవాలి - ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు పింగళి వేంకటేశ్వర రావు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్24:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి దేవస్థానంలో సనాతన ధర్మ రక్షణ కోసం ప్రత్యేక బోర్డుని ఏర్పాటు చేయాలనీ ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు పింగళి వేంకటేశ్వర రావు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం తొలి అక్షరం దినపత్రిక ద్వారా తిరుపతి ప్రసాదం కల్తీపై తన అభిప్రాయాలని తెలియజేశారు.ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ...పవిత్ర తిరుపతి ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారనే ఆరోపణలపై వేగంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు పింగళి వేంకటేశ్వర రావు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు.కలియుగ వైకుంఠంలా అలరారుతున్న సాక్షాత్ శ్రీమహావిష్ణువే కొలువుదీరిన తిరుమలపై అక్కడి పవిత్రతపై స్వామివారి లడ్డూ ప్రసాదంపై వివాదం చెలరేగడం అటు దేశవ్యాప్తంగా చర్చనీయాంశ మైందన్నారు. స్వయానా ముఖ్యమంత్రి స్థాయి నాయకుడు ఇలాంటి ఆరోపణలు చేయడం ప్రపంచవ్యాప్తంగా హిందూ సమాజాన్ని దిగ్భ్రాంతికి గురి చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయం భక్తుల ను కలవరపెట్టడానికా? దేవుడిపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని తక్కువ చేయడానికా? లేదా రాజకీయ ప్రయోజనానికా? అని అభిప్రాయ పడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతియా సే విధంగా ఉందన్నారు. కారణాలు ఏవైనా ప్రజలందరికీ స్వామి పట్ల ఉన్న భక్తి ఎన్నటికీ తగ్గదనీ అన్నారు. కొంతమంది ఈ విషయాన్ని గమనించి కూడా ఇష్టం వచ్చినట్లు రాజకీయ ప్రకటనలు చేయడం వారి విజ్ఞతకు ఒక నిదర్శనం అని అన్నారు.ఇలాంటి వారిని ప్రజలు క్షమించారని తెలుసుకోవాలి సూచించారు.ఒక ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తికి ఇటువంటి విషయాలు దృష్టికి వచ్చినప్పుడు ప్రజల శ్రేయస్సు వాళ్ళ మనోభావాలు దెబ్బతీయకుండా తక్షణమే విచారణ చేపట్టి దోషులైన వారిని శిక్షించాలని కోరారు. ప్రజల దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి కి ఉందన్నారు. ఇలాంటి ప్రకటనలు ప్రజల రాజకీయ లబ్ధి కోసమేనని భావిస్తారనీ పేర్కొన్నారు.ప్రసాద తయారీ విషయంలో ప్రజలకు అపార నమ్మకం ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమేకల్పించుకొని తగిన విచారణ చేపట్టి దోషలను శిక్షించాలని కోరారు.ప్రస్తుత ఈ పరిస్థితిని చక్క పెట్టాలని ప్రధానమంత్రి పై ప్రజలు ప్రగాఢ విశ్వాసంకలిగి ఉన్నారని అన్నారు.ప్రజలందరూ ఎటువంటి భావోద్వేగాలకు లోనవ్వకుండా సహకరించడమే హిందూ ధర్మం లక్షణమని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం నిరంతరం ప్రసాదాల విషయంలో పర్యవేక్షణ చేపట్టాలని కోరారు.



# ప్రభుత్వ విద్యా విధానం సంస్కరణల అనివార్యత

- జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత: పరాంకుశం రఘు నారాయణ



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్24:** మన స్వాతంత్ర్య భారతంలో తన 75 ఏళ్ల ఈ వజ్రోత్సవ ప్రస్థానంలో కూడా ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశంగానే ఉండటం ఓ గమనార్హం. ప్రధానంగా విద్యా,వైద్య రంగాలలో ఆశించిన స్థాయిలో ప్రగతి సాధించకపోవటాన్ని గమనంలోకి తీసుకుంటే పలురకాల ఆశ్చర్యకర సంఘటనలు మన కళ్ళ ముందు కదలాడక మానవు.ఇంకా పై చదువు కోసం విదేశాలకు వలస వెళ్లే వారి సంఖ్య నానాటికీ పెరుగుతూనే ఉందంటే దానర్థం ఇక్కడి విద్యా విధానంలో నాణ్యత కొరవడింది అనే కదా? దాని అంతరార్థం.ఇందువల్ల మానవ వనరుల ద్వారా లభించే సంపద వారి శక్తి యుక్తులు మరో దేశం అభివృద్ధికి దోహదపడుతున్నదనేదే ప్రస్తుత చర్చనీయాంశం.ఈ దేశపు విద్యా వనరులతో కళాశాల స్థాయి వరకు చదువుకున్న యువత శక్తి యుక్తులు,సృజనాత్మక నైపుణ్యాలు మరో దేశం నిర్మాణాత్మక అభివృద్ధికి ఉపయుక్తంఅవుతున్నాయనుటలో సందేహం లేదన్నదే సకారాత్మక భావాత్మక వాదం.మనదేశంలో నలంద,తక్షశిల లాంటి అపూర్వ వైభవం వున్న విశ్వస్థాయి విశ్వవిద్యాలయాలు కొలువైనప్పటికిని భారీగా ఖర్చయినప్పటికిని వైద్య,ఇంజనీరింగ్ విద్యల కోసం ఇంకా పొరుగు దేశాలకు వెళ్ళటం ద్వారా మరీ ముఖ్యంగా పేద,మధ్యతరగతి వర్గాల వ్యక్తుల ఆర్థిక పరిస్థితి బాగా దెబ్బతింటున్నదన్నది ఓ చారిత్రక సత్యం.ఇక మన తెలంగాణ రాష్ట్ర విషయానికి వస్తే, నేషనల్ అచీవ్మెంట్ సర్వే ప్రకారం దేశంలోని మిగతా రాష్ట్రాలతో పోలిస్తే విద్యా ప్రమాణాల్లో 34వ స్థానంలో ఉండటంతో పాటు పూర్వ ప్రాథమిక, ప్రాథమిక, మాధ్యమిక,కళాశాల,విశ్వవిద్యాలయస్థాయిలలోని విద్యాలయాల్లో మరీ ముఖ్యంగా మోడల్ స్కూల్లలో టీచర్లు లేని పరిస్థితి లాంటివెన్నో సమస్యలు సగటుజీవిని ఆశ్చర్యపరుస్తున్నాయి. ప్రధానంగా బోధనా సిబ్బంది,మౌళిక వసతులు,విద్యార్థి స్థాయి కనుగుణమైన రీతిలో కరికులంలో మార్పు సమాజ భాగస్వా మ్యం,మధ్య ఎంతో అంతరం,మరింత అగాధం నెలకొన్నదన్నది ఓ వాస్తవం.సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు,మోడల్ పాఠశాలలు కూడా అనునిత్యం అనేకానేక సమస్యలతో సతమతమవుతున్నాయి. ఒకే గదిలో నడుస్తున్న ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఆ ఉపాధ్యాయులపై పడుతున్న అదనపు భారం మాటల్లో చెప్పలేనిది.ఇద్దరున్న పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుని బాధ్యత నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు ఇటు ప్రణాళికేతర పనులతో సతమతమవుతూ,తన వృత్తి ధర్మం విషయంలో బోధన దిశగా న్యాయం చేయలేకపోతున్నాడన్నది వాస్తవం.ఓ వైపు బహుళ తరగతి బోధనతో విద్యా నాణ్యత, గుణాత్మకత, సృజనశీలత దెబ్బతింటున్నది.ఇంకా మధ్యాహ్న భోజనం వండే సహాయకులకు సకాలంలో డబ్బులు అందక పోవడం ద్వారా వారిపై అజమాయిషి, నియంత్రణ లోపం స్పష్టంగా కనిపిస్తున్నది. అలాగే పాఠశాలల కనీస పాఠశాల నిర్వహణ గ్రాంట్స్,క్రీడా గ్రాంట్స్ సకాలంలో అంధించటంలోనూ విడతల వారీ పాఠ్య పుస్తకాల వితరణ ద్వారా మాటిమాటికీ ప్రధానోపాధ్యాయులు మండల విద్యా వనరుల కేంద్రానికి వెళ్లడం.పారిశుద్ధ్య సహాయకుల ( స్కావెంజర్స్) నియామకంలో జాప్యం తదితర సమస్యలెన్నో ఉపాధ్యాయ లోకం ఎదుర్కొంటున్న కొన్ని తాత్కాలిక సమస్యలను ఉదాహరించవచ్చు. ప్రధానోపాధ్యాయులు నిత్యం ఉత్తర ప్రత్యుత్తరాలు భట్వాడా చేసే వ్యక్తిగాను,పలురకాల గణాంకాలాధికారిగానూ ఓ పరిమితమైన విద్యుక్తధర్మమనే ఓ ఛత్రంలో ఏదో ఒక సమయంలో బంధీ కావడంతో నిచ్చలంగా బోధనపై దృష్టిని మరల్చలేకపోతున్నాడు. తద్వారా మానవ వనరుల వినియోగం వృధా అవుతున్నదనేది నా వాదం.క్రీడా నైపుణ్యం పెంచడానికి గాను వ్యాయామ ఉపాధ్యాయులు లేరు.అలాగే క్రీడా పరికరాల కొరత స్పష్టంగా కనిపిస్తున్నది ఒకవేళ ఉన్నా ఆటస్థలాలూ లేవు.రాష్ట్రంలోని పాఠశాలలన్నీ పేరుకు ఆంగ్లమాధ్యమం పాఠశాలలైనా, సంపూర్ణంగా ఆంగ్ల మాధ్యమంలో బోధన చేయటం నేటి ఉపాధ్యా యులకు కత్తి మీది సాము అని చెప్పక తప్పదు.ఇది కూడా ఓ వాస్తవమే.ఈ సమస్య లోతు పాతుల గురించి ముఖతః చెప్పనప్ప టికిని ప్రతి ఉపాధ్యాయుడు నిత్యం ఎదుర్కొనే ఓ సమస్యనే ఇటీవల కాలంలో ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్కులు అటు ఉపాధ్యాయ లోకానికి విద్యార్థి లోకానికి పనిభారంగా పరిణమించాయ నుటలోనూ ఎలాంటి సందేహం లేదు.బోధనలో స్వేచ్ఛలేని వాతావరణంతో ఉపాధ్యాయులు దిక్కుతోచని రీతిలో కొట్టుమిట్టాడుతున్నారు. అందుచేత నాణ్యత,గుణాత్మక విద్యనందించడంలో వారి గోడును వినే వారే కరువైనారు.తమ విద్యుక్తధర్మాన్ని నెరవేర్చే క్రమంలో అటు పర్యవేక్షణాధికారులకు ఉపాధ్యాయులకు అంతరం బాగా పెరుగుతున్నది. మరీ ముఖ్యంగా ఉపాధ్యాయుల ఆలోచనా విధానానికీ, ఇప్పుడు విద్యార్థులకు అందించిన పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్కుల నడుమ అంతరం బాగా ఉందన్నది ఓ వాస్తవం. ప్రధానంగా ప్రభుత్వం చిత్తశుద్ధిలేమితనం, ఉపాధ్యాయ శిక్షణ పొందినవారిలో సైతం పేరుకుపోయిన నిరుద్యోగం,ప్రైవేట్ పాఠశాలలన్నీ ఉపాధినిచ్చే కారా?నాలుగా,ఓ వాణిజ్య కేంద్రాలుగా ఇమ్మడి ముబ్బడిగా వెలుస్తున్నాయి.ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను చితికిలపడేలా ఓ పెద్దన్న పాత్రను పోషిస్తు న్నాయి. ప్రైవేటు పాఠశాలల ఆకర్షణలో పేద, మధ్యతరగతి వర్గాలు నలుగుతున్నాయి.రోజు రోజుకీ ప్రభుత్వ విధానాలు కూడా పరోక్షంగా ప్రైవేటు పాఠశాలలను ప్రోత్సహించడానికే దోహదపడుతున్నగా మనం గమనించవచ్చు.ఈ సమస్యలను అధిగమించాలంటే విద్యారంగాన్ని అత్యంత ప్రాధాన్యతా రంగంగా గుర్తించడంతో పాటుగా,విద్యకు బడ్జెటు కేటాయింపు పెంచడంతో పాటు సకాలంలో పాఠశాలలకు నిధుల వితరణ తదితర విషయాల్లో విప్లవాత్మక మార్పులు వస్తేనే ప్రభుత్వవిద్య ఓ గాడిన పడుతుంది.ఆ దిశగా అత్యంత చొరవతో ఇటీవల కాలంలో అత్యున్నత ప్రమాణాలతో సమీకృత గురుకులాలు,స్కిల్ యూనివ ర్సిటీల ఏర్పాటు,5ం3ం3ం4 విద్యా విధానంపై కసరత్తు ప్రారం భించడం, బడుల పూర్వ వైభవానికి రోజు 20 నిమిషాలు వెచ్చిం చాలని ఉపాధ్యాయులకు సూచనలివ్వడలాంటివి ఇటీవలికాలంలో తీసుకున్న శుభపరిణామాలు.ఆ కోణంలోనే పాఠశాలల్లో నైతిక విలువల పెంపు ,ప్రీ ప్రైమరీ నుండి యూనివర్సిటీ విద్య దాకా పైలట్ స్టడీస్ ద్వారా విద్యా ప్రమాణాల పెంపు,సమగ్ర విధాన రూపకల్పనకై ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే విద్యా కమిషన్ సకాలంలో సమగ్ర నివేదికను ప్రభుత్వానికం దిస్తే,ప్రస్తుత పెను సవాళ్లకు తక్షణం ఓ పరిష్కారం లభిస్తుందని ఆశిద్దాం అలాగే ఇటీవల డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విడుదల చేసిన జీవో నెంబర్:25 ద్వారా టీచర్స్ వర్క్ అడ్జస్ట్మెంట్ చేసే ఈ పరిణామం,వెనువెంటనే అమలు చేసే ప్రక్రియ ఓ రకంగా ప్రభుత్వ పాఠశాలల నిర్వీర్యానికి దోహదం చేసే చర్యగా మేధావులంతా భావిస్తున్నారు.ఓ దిశా నిర్దేశానిస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికై వినూత్న రీతిలో తమ తమ సిఫార సులను విద్యావేత్తలు,ఉపాధ్యాయ సంఘాలనేతలు,సామాజిక వేత్తలు విద్యా కమిషన్ కు తమ సలహాల,సూచనల రూపేణా అందించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తారని ఆకా ంక్షిద్దాం. ప్రభుత్వ పాఠశాలలన్నీ పూర్వవైభవాన్ని సంతరించు కొనుటలో ప్రభుత్వం చూపించే ప్రత్యేకచొరవను అభినందిద్దాం.

# విద్యుత్ సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించిన జిల్లా ఎస్సీ జే.నరేష్





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్24:** విద్యుత్ సమస్యలు పై తొర్రూర్ డివిజన్ కేంద్రంలో మంగళవారం అవగాహన సదస్సును మహబూబాబాద్ జిల్లా సర్కిల్ ఎన్పిడీసీల్ ఎస్సీ జే. నరేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా దంతాలపల్లి, రిపోని గ్రామాలను సందర్శించి అక్కడ జరుగుతున్న బిలో పోవర్టీ లైన్ రూ.935 ల మీటర్ ల ఫిక్షింగ్ గురించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు.అలాగే అక్కడ ఉన్న వినియోగదారులు వారి సమస్యలు వినడం జరిగింది.అదేవిధంగా ఆ గ్రామంలో ఉన్న ప్రజలందరికీ మీటర్ ద్వారా విద్యుత్ ను వినియోగించుకోవాలని సూచాలను ఇవ్వడం జరిగింది.స్థానిక తొర్రూర్ పట్టణంలో ఈఆర్ఓ కార్యాలయంలో ఈఆర్ఓ కోఆర్డినేషన్ మీటింగ్ కి ఎస్సి హాజరై రెవెన్యూ, టెక్నికల్ పరంగా,విద్యుత్ ప్రమాదాల గురించి ఏఐ లకి, సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగిం ది. తొర్రూర్ డివిజన్ డిఈ జి. మధుసూదన్,ఏడి లు,ఎస్ఏఓ రమాదేవి,ఏఈ, ఏఓ, జేఏఓ లు వెంకటేష్లు పాల్గొన్నారు.

# తొర్రూరు మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్‌కు జైలు శిక్ష

**తొలి అక్షరం/తొర్రూరు, సెప్టెంబర్ 24:** మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్ కు మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు 4000 రూపాయల జరిమానాలి విధిస్తూ తొర్రూర్ సీనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత తీర్పునిచ్చారు అని తొర్రూర్ ఎస్సై ఉపేందర్ మంగళవారం తెలిపినారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం 2013 సంవత్సరంలో అప్పటి తొర్రూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ధరావత్ రాజేష్ నాయక్ తొర్రూరు గ్రామపంచాయతీ ఆఫీస్ లో అర్ధరాత్రి ఒక మహిళతో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడగా అప్పటి తొర్రూర్ ఎస్ఐ గా ఉన్న రాయల.వెంకటేశ్వర్లు పట్టుకొని కేసు నమోదు చేయగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ సార్ల రాజు గారు విచారణ చేపట్టి కోర్టులో చార్జీట్ ఫైల్ చేయనైనది.సాక్షాదారులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి గణేష్ ఆనంద్ ,రేవతి దేవి కేసు వాదించగా కేసు పూర్వాపరాలను పరిశీలించి తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత గారు మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు 4 వేల జరిమానా విధించడం జరిగింది.

# బహిరంగ సభకు బయలుదేరిన పాపన్నపేట మండల రేషన్ డీలర్‌లు

**- సమస్యలు పరిష్కరిస్తాం**



**తోలి అక్షరం/పాపన్నపేట, సెప్టెంబర్ 24:** మండల రేషన్ డీలర్లు పఠాన్ చెరువులోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర సభకి తరలివెళ్లారు.గౌరవ వేతనం రూ. 5.000 ,కమిషన్ రూ.300 ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.ఈసభకు ముఖ్య అతిథిగా అల్ ఇండియా అధ్యక్షులు మురళి,రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు,డీలర్ల గౌరవ రాష్ట్ర అధ్యక్షుడు,పఠాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి వచ్చారు.డీలర్ల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారిస్తామని పేర్కొన్నారు.ఇందులో భాగంగా మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్ పాపన్నపేట మండల అధ్యక్షుడు అర్కేల శ్రీనివాస్, రాజకుమార్,దశరథ్,నవీన్ గౌడ్,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ అసంబద్ధ రేషనలైజేషన్ జీవో 25ను సవరించాలి: టిపిటిఫ్ మండల అధ్యక్షులు క్రాంతి కుమార్



**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్ 24:** ప్రభుత్వ అసంబద్ధ రేషనలైజేషన్ జీవో 25 ను సవరించాలని టి పి టి ఫ్ మండల అధ్యక్షులు క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జీ.వో 25 పై ఉపాధ్యాయులు తమ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జీవో 25ని వల్ల ప్రభుత్వ బడుల మనుగడ ప్రశ్నార్ధకం అవుతుందన్నారు. ప్రభుత్వ బడుల పై తల్లితండ్రుల నమ్మకం పోతుందని, ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు తగ్గిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే సవరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహులపేట కాంప్లెక్స్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**- మహబూబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు**



**తొలి అక్షరం/డోర్నకల్/మరిపెడ, సెప్టెంబర్ 24:** ఊకల్ తండాలో మహబూబాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తండ్రి ఇటీవలే స్వర్గస్తులయ్యారు విషయం తెలుసుకున్న మహబూబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు వారి దగ్గరకు వెళ్లి మృతిచెందిన శంకర్ నాయక్ తండ్రి కెవ్ల నాయక్ చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ గుడిపూడి నవీన్ రావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు,పురుగు మందులు "ఈ పాస్"విధానం ద్వారా విక్రయించాలి: వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస్..

**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్ 24:**మండలంలోని అధీకృత డీలర్లు ఎరువులు పురుగు మందులు" ఇపాస్"విధానం ద్వారా విక్రయించాలని వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస్ సూచించారు.మంగళ వారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డీలర్ల కు అవగాహన సదస్సు నిర్వహించారు. శ్రీ నివాస్ డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన పురుగు మందులు ఎరువులనువిక్రయించాలని,ఎరువులను" ఈ పాస్ "మిషన్ ద్వారా విక్రయించాలని సూచించారు.విత్తన పురుగు మందుల చట్టం, ఫర్టిలైజర్స్,కంట్రోల్ ఆర్డర్ చట్టం ద్వారా స్టాక్ రిజిస్టర్లను ప్రతి దినం నమోదు చేయాలని,అదేవిధంగా స్టాక్ బోర్డులు ఏర్పాటు చెయ్యాలని డీలర్లకు కోరారు. మండల వ్యవసాయ శాఖ అధికారి యాస్మిన్ ఏ ఈ వోలు, డీలర్లు పాల్గొన్నారు.




# విశ్రాంత ఉద్యోగి కుమ్మరి వెంకయ్య మరణం బాధాకరం

**- పాపన్నపేట మండల్ రెడ్డి సంఘము అధ్యక్షుడు గడీల శేషశయన రెడ్డి**



**తోలి అక్షరం/పాపన్నపేట, సెప్టెంబర్ 24:** పాపన్నపేట మండల ప్రాథమిక సహకార సంఘములో ఉద్యోగిగా పనిచేసిన వెంకయ్య మరణం చాల బాధాకరమని పాపన్నపేట మండల రెడ్డి సంఘము అధ్యక్షుడు గడీల శేషశయన రెడ్డి పేర్కొన్నారు. మండలంలో వ్యవస్థకు మనం పనిచేయాలి అపుడే ఆ వ్యవస్థ మనకు ఆధారం అవుతుందని అనేవారన్నారు.సహకారం సంగంలో రుణాల పంపిణి వసూళ్ళలో శ్రద్ద చూపేవారని అయన పేర్కొన్నారు.అందరితో మమేకమై 30 ఏళ్లకు పైగా ఇక్కడే ఉండి స్థానికుడయ్యాడని ఆయన పేర్కొన్నారు.పదవి విరమణ పొందిన తర్వాత సైతం అదే సొసైటీ లో పనిచేశారని అందుకే మండల ప్రజలతో ఆయనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

# అంకితభావంతో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి బానోత్ సునీత

**- మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి**

**- బదిలీపై వెళ్తున్న కార్యదర్శికి ఘన సన్మానం**

**- అత్యుత్తమ సేవలు అందించిన కార్యదర్శిగా ప్రజల మన్ననలు**

**- స్వచ్ఛత విధుల్లో ఆమెకు ఆమే సాటి..**

**- పరిశుభ్రత, తడి, పొడి చెత్తపై గ్రామస్తులకు అవగాహన..**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 24:** అంకితభావంతో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి బానోత్ సునీత మంచి గుర్తింపు తెచ్చుకున్నదని మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి అన్నారు.తిరుమలాయపాలెం మండలం, తిరుమలాయపాలెం గ్రామంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి భానోత్ సునీత బదిలీపై వెళ్లిన సందర్భంగా పంచాయతీ సిబ్బందితోపాటు, గ్రామ ప్రజలు ఆమెను ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించి స్వచ్ఛత విధుల్లో ఆమెకు ఆమె సాటి అని ఆయన అన్నారు.చేస్తున్న పని ఉసరించుకోకుండా ప్రజల ఆరోగ్యం పరమావధిగా ప్రతిరోజు స్వచ్ఛ కార్యక్రమాల్లో పాల్గొన్నదన్నారు.



**గ్రామానికి అత్యుత్తమ సేవలు అందించిన కార్యదర్శి.. బానోత్ సునీత.. మాజీ సర్పంచ్ కొండబాల కొండబాల వెంకటేశ్వర్లు.**గ్రామానికి అత్యుత్తమ సేవలు అందించిన కార్యదర్శిగా ప్రజల మన్ననలు పొందిందని తిరుమలాయపాలెం మాజీ సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు అన్నారు.గ్రామపంచాయతీ అభివృద్ధికి ఆమె కృషి,సేవలు ఎనలేనివని ఆయన అన్నారు..ఆమె సేవలు ఎంతో ప్రశంసనీయమని, గ్రామ ప్రజలతో మమేకమై నిస్వార్థంగా పనిచేసిన పంచాయతీ కార్యదర్శిగా పేరొందిందని ఆయన ఆయన కొనియాడారు. గ్రామ అభివృద్ధిలో ఆమె కృషి చెప్పుకోదగ్గ విషయమని వారన్నారు. నేను సర్పంచ్ గా ఉన్న కాలంలో ఇండ్లు లేని పేద ప్రజలకు 133 ప్లాట్లు ఇవ్వడంలో ఆమె కృషి చెప్పుకోదగ్గ విషయమని కొండబాల అన్నారు.అంతేకాకుండా గ్రామపంచాయతీకి అదనపు ఆధాయాన్ని సమకూర్చుతూ సానికులు అధికారుల నుంచి ప్రశంసలు పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత బదిలీపై వెళ్తున్న సన్మాన గ్రహీత పంచాయతీ కార్యదర్శి బానోత్ సునీత మాజీ సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు మాజీ ఉపసర్పంచ్ పచ్చిపాల మన్సూర్ పోలే పొంగు సంధ్య వీణ సుజాత కౌసల్య రాజేష్ రమేష్ ఏసుబాబు సాయి చుంచు రాము జక్కుల రాజేష్ గొలుసు ఉపేందర్ కొమ్ము వీరబాబు రాగోలు చిరంజీవి కొండలు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలి: ఐసిడిఎస్ ఏసీడీపీవో ఉదయశ్రీ

**- పోషక ఆహార పదార్థాలపై అవగాహన - ఘనంగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు - పిల్లలకు అన్నప్రసన, అక్షరాభ్యాసాలు**



**తొలి అక్షరం/తిరుమలయపాలెం,సెప్టెంబర్ 24:**గర్భిణులు, బాలింతలు పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ ఏసీడీపీవో ఉదయశ్రీ సూచించారు. మంగళవారం తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో కాకరవాయి, సుబ్లెడ్ సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ ఆధ్వర్యంలో పోషకాహార మహోత్సవాలను నిర్వహించి పోషకాహార పదార్థాలపై అవగాహన కల్పించారు. సామూహిక సీమాంతాలు,పిల్లలకు అన్నప్రసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో ఉదయశ్రీ మాట్లాడుతూ..గర్భిణులు, బాలింతలు పోషక విలువ లు గల ఆహారాన్ని తీసుకుంటే బిడ్డ ఎదుగుదల బాగుంటుందన్నారు. పాలు, గుడ్డు ఆకు కూరలు, పప్పు దినుసులు వం టి ఆహార పదార్థాలను తీసుకుంటే తల్లిబిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో సుబ్లేడ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వసుంధర,మాధవి,సుబ్లేడు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, అంగన్వాడీ టీచర్లు మంజుల, సుహాసిని, సరిక,గాయత్రి,పుష్ప, సునీత, కాకరవాయి,సుబ్లేడు,సెక్టార్ల అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్స్, గ్రామస్తులు,పిల్లల తల్లులు పాల్గొన్నారు.



# డిఎంజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి" అశోక్"కు ఘన సన్మానం..



**తొలిఅక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్ 24:**రాష్ట్ర డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి బొడ్డ అశోక్ కు ఘన సన్మానం నిర్వహించారు.మంగళవారం మండల కేంద్రంలో రాజకీయ పార్టీలకుచెందిననేతలు, మండల జర్నలిస్టులు దుశ్శాలువాతో సయుక్తంగా ఘన సన్మానం గావించారు.ఈ సన్మానం కార్యక్రమంలో రాష్ట్ర కీసాన్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్,తాజా మాజీ వైస్ ఎంపీపీ జెల్లవెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ డిజిటల్ మీడియా రంగం దూసుకుపోతున్న తరుణంలో అశోక్ చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయిలో కీలక పదవి అప్పజెప్పడం శుభాపరిణామని,భవిష్యత్తులో మరిన్ని పదవులు పొంది జర్నలిస్టులకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మద్ది వెంకటేశ్వర్లు, పోరండ్ల,లక్ష్మయ్య,గొల్లపల్లి విజయ్ బాబు, మస్కపురి కుమారస్వామి,జగన్ చీకటి జగదీష్,క్రాంతి,వివేక్ శ్రీధర్ నాయకులు దాసరి ప్రకాష్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్




**తొలి అక్షరం/ పర్వతగిరిసెప్టెంబర్ 24:** పర్వతగిరి మండల కేంద్రం లో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ అపర్ణ తెలిపారు. గురుకుల కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరమునకు గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలిపోయిన 15 సీట్లకు(ఎంపీసీ-, బైపీసి-) ది 25-9-24 న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు, మార్చి2024 పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు సెప్టెంబర్ 25న పర్వతగిరి సాంఘిక సంక్షేమ పాఠశాలలో నిర్వహించబోయే స్పాట్ అడ్మిషన్లకు ఉదయం 10 గంటల నుండి 4 గంటల మధ్య తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు. అర్హులైన విద్యార్థులు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఈ సందర్భంగా తెలిపారు.

# పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డ ఆరోగ్యం



**తొలి అక్షర/నర్సింహులపేట,సెప్టెంబర్24:** పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా చిన్నారులు,గర్భిణులు,బాలింతలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తహశీల్దార్ చప్పిడి నాగరాజు,సిడిపిఓ ఎల్లమ్మ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో పోషణ మాసం సందర్భంగా పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారంతో తయారుచేసిన వివిధ రకాల ఆరపదార్థాలను తయారుచేసి స్టాళ్లను ఏర్పాటు చేశారు.పలువురికి శ్రీమంతం,అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికంగా లభించే కూరగాయలు,ఆకుకూరలు,పప్పు దినుసులు తింటే పోషక విలువలు పెరుగుతాయని,శరీరంలో రక్తహీనతను అరికట్టవచ్చునని అన్నారు. పండ్లు,కూరగాయలు, ఆకుకూరలతో ఐసిడిఎస్ నమూనాను తయారు చేసి వాటి వద్ద ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాధవి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,అంగన్వాడి సెక్టార్ల సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు,ఆశాలు తదితరులు ఉన్నారు.



# ఘనంగా NSS DAY ఆవిర్భావ దినోత్సవం



**తోలి అక్షరం/మరిపెడ,సెప్టెంబర్ 24:** మరిపెడ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో సెప్టెంబర్ 24న NSS విభాగం ఆధ్వర్యంలో NSS DAY ఉత్సవాలను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీవన్ కుమార్ మాట్లాడుతూ NSS ప్రాధాన్యత మరియు ప్రస్తుత సమాజంలో NSS పాత్ర గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. అలాగే ఈ సంవత్సరం NSS థీమ్ "ప్లానెట్ టు ప్లాస్టిక్" అని , అలాగే విద్యార్థులు సమాజంలోకి వెళ్లి శ్రమ విలువను తెలుసుకోవాలి మరియు శ్రమ ను గౌరవించేటట్లుగా ఉండి సమాజానికి సేవ చేస్తూ, తమ భవిష్యత్తుని ఎలా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలో విద్యార్థులకు వివరించడం జరిగింది. NSS విభాగ అధిపతి డాక్టర్. గట్టిగుండె. వెంకయ్య మాట్లాడుతూ NSS ఎలా ఆవిర్భవించింది, విద్యాసంస్థల్లోకి ఎందుకు ప్రవేశపెట్టారు , విద్యార్థులు ఎందుకు సమాజంలో సేవ చేయాలి అనే విషయాలన్నిటిని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, సెట్రామ్, వరలక్ష్మి, మేఘమాల,సురేంద్రరెడ్డి, వెంకటరమణ, నరసింహారావు , వెంకన్న, లక్ష్మా, రవి మరియు నాన్ టీచింగ్ సిబ్బంది యాకూబ్, రమాదేవి ,కొమరయ్య, ఉప్పలయ్య మరియు విద్యార్థిని ,విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

# ఆదర్శలో అతిథి అధ్యాపకుల కోసం ధరకాస్థుల స్వీకరణ: ప్రిన్సిపాల్ జి. ఉపేందర్ రావ్.



**తొలి అక్షరం /నెల్లికుదురు,24:** నెల్లికుదురు ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో కాలిగా వున్న అధ్యపక పోస్ట్ లకు సంబంధించి అతిధి అధ్యాపకుల నియామకం కోసం ధరకాస్థులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జి. ఉపేందర్ రావ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 6 నుండి 8 తరగతుల వరకు తెలుగు, 9వ తరగతి నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు బోటని సబ్జెక్టు లను బోధించుటకు గాను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. తెలుగు కోసం ఏదేని డిగ్రీతో పాటు టిపిటి, బోటని కోసం సంబంధిత సబ్జెక్టు లో పిజి తో పాటు బిఈడి పాసై వుండాలన్నారు అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 26 వ తేదీన పాఠశాల యందు ఉదయం పది గంటలకు సంబంధిత సర్టిఫికెట్ లతో ఇంటర్వ్యూ మరియు డెమో తరగతులకు సంసిద్ధులై రావాలన్నారు. గతంలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాలల్లో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.

# పాతర్లపాడు, తిప్పారెడ్డిగూడెం గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరం

**- పాతర్లపాడు సబ్ సెంటర్ ఏఎన్ఎం రచ్చ సీత**




**తొలి అక్షరం /తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 24:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని పాతర్లపాడు తిప్పా రెడ్డి గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశానుసారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు విస్తృతంగా పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకొని ఔషధాలు తీసుకున్నారు. హెల్త్ సబ్ సెంటర్ ఏఎన్ఎం రచ్చ సీత మాట్లా డుతూ గ్రామ ప్రజలు బిపి, షుగర్ పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలని కోరారు. అలాగే బిపి షుగర్ ఉన్నవారు ప్రతి నెల మందులు తీసుకుని టైం ప్రకారం తప్పకుండా వాడాలని చెప్పారు. పరిసర ప్రాంతాలు,ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించి నట్లయితే వ్యాధులకు దూరంగా ఉంటారని ఆమె తెలియజేశారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు,చిన్న పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆకుకూరలు, కాయకూరల ఆహారం తీసుకోవాలని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సీతా అనిత ఎం ఎల్ హెచ్ పి ఓ నాగవేణి ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# మానవత్వం మంట కలిసిన వేళ

- చేపల లోడుతో వెళ్తున్న వ్యాన్ బోల్తా
- ఒక వ్యక్తి అడ్డు రావడంతో బండి బోల్తా చేపలు మొత్తం నేలపాలు
- అతని పరిస్థితి విషమంగా ఉండడంతో ఆసుపత్రికి తరలింపు
- చేపల కోసం ఆరాటం తప్ప వాహనాన్ని లేపే వారే లేరు
- పోలీస్ వారికి సమాచారం ఇవ్వడంతో బండిని లేపి స్టేషన్ కి తరలించారు
- రోడ్డు బాగోలేకనే ఈఘటన జరిగింది అని స్థానికుల ఆవేదన
- ఎమ్మెల్యే స్పందించి వెంటనే మరమ్మత్తులు చేయించాలి అని డిమాండ్





**తొలి అక్షరం/డోర్నకల్/మరిపెడ, సెప్టెంబర్ 24:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ఈరోజు ఉదయం చేపల లోడుతో వెళ్తున్న AP39UL4858 అనే నెంబర్ గల వ్యాన్ ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడింది ఖమ్మం నుంచి వరంగల్ వెళు తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది ఈ ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి వెంటనే అక్కడున్న స్థానికులు చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు అయితే పక్కనే ఉన్న నాలుగు గిర్రల బండి మీద పడడంతో బండి పూర్తిగా డామేజ్ అయింది చేపల వ్యాన్ కింద పడడంతో అక్కడ ఉన్న స్థానికులు కాలనీవాసులు వ్యాన్ దగ్గరకు చేరుకుని చేపల కోసం ఎగబడ్డారు అందరూ చేపలు ఏరుకునే పనిలోపడ్డారు కానీ ఏ ఒక్కరు కూడా క్రింద పడిన బండిని పైకి లేపడానికి సహాయం చేయలేదు అని అక్కడున్న స్థానికులు చెబుతున్నారు పోలీసులకి సమాచారం అందించడంతో వెంటనే మరిపెడ ఎస్సై సంతోష్ స్టేషన్ సిబ్బంది ఘటన జరిగిన ప్రదేశానికి వచ్చి అక్కడ ఉన్న జనాలని చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చి ట్రాఫిక్ ని నియంత్రించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేశారు అక్కడ ఉన్న స్థానికులు మాట్లాడుతూ అక్కడ రోడ్డు వంపులు దింపులుగా ఉండడం వల్లనే బండి అదుపుతప్పింది అని అన్నారు స్థానిక ఎమ్మెల్యే ఇప్పటికైనా ఈ ఘటన మీద స్పందించి రోడ్డుకి వెంటనే మరమ్మత్తులు చేపించి ఇలాంటి సంఘటనలు మరొకసారి జరగకుండా చూడాలి అని కోరారు అలాగే కనీస మానవత్వం లేకుండా చేపల కోసం ఎగబడటం గాయపడిన వారిని వదిలేసి ఇలా చేయడం పట్ల సమాజంలో మానవత్వం అనేది లేకుండా పోతుంది అని ఇది చాలా బాధాకరం అని అక్కడ ఉన్న స్థానికులు చెబుతున్నారు.

# రైతు నేస్తం ప్రోగ్రాంలో భాగంగా వరి, పత్తి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాలి: ఏఓ వినయ్ కుమార్



**తొలి అక్షరం /నరసింహుల పేట సెప్టెంబర్ 24:** మండల కేంద్రంలో అల్వాల నవీన్ పత్తి చేనులో మంగళవారం రైతు నేస్తం ప్రోగ్రాంలో భాగంగా వరి పత్తి లో తీసుకోవాల్సిన సమగ్ర సస్యరక్షణ చర్యలు గురించి అవగాహన కల్పించిన ఏఓ వినయ్ కుమార్ రైతులకు అవగాహన కల్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ యాసంగి కంది పంటల గురించి కూడా రైతులకు వివరించడం జరిగిందిప్రస్తుత వాతావరణ పరిస్థితులలో, వరిలో సుడిదోమ ఆశించే అవకాశం కలదు. ఈ పురుగులు ఆశించిందం గమనించినట్లైతే, పొలంలోంచి నీటిని తీసివేసి, నివారణకు వర్షాలు తగ్గిన తరువాత, 1.5 గ్రా. ఎసిఫేట్ 75 ఎస్ పి. లీటరు నీటికి కలిపి వరి పైరు మొదళ్ళపై పడేట్లు పిచికారి చేయాలి.ఒకవేళ దోమ ఉధృతి ఎక్కువగా ఉన్నట్లైతే నివారణకు వర్షాలు తగ్గిన తరువాత, 0.4 గ్రా. డైనోటెఫ్యురాన్ 20 ఎస్ జి. (లేదా) 0.60గ్రా. పైమెట్రోజిన్ 50 డబ్ల్యు జి. (లేదా) ట్రైఫ్లూమెజోపైరిమ్ 0.485 మి. లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.వరిప్రస్తుత గాలిలో అధిక తేమ వలన వరిలో బాక్టీరియా ఆకుఎండు తెగులు సోకే అవకాశం ఉంది. వీటి లక్షణాలు గమనించినట్లైతే, నివారణకు, వర్షాలు తగ్గిన తరువాత, 0.2 గ్రా. ప్లాంటోమైసిన్ లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.ప్రస్తుతం గాలిలో అధిక తేమ ఉండటం వలన వరిలో అగ్గి తెగులు సోకే అవకాశం ఉంది. వీటి లక్షణాలు గమనించినట్లైతే, నివారణకు, వర్షాలు తగ్గిన తరువాత, 0.6 గ్రా. ట్రైసైక్లోజోల్ (లేదా) 1.5 మి. లీ. ఐసోప్రోథయోలేన్ లీటరు నీటికి కలిపి 10-15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.ప్రస్తుత రాత్రి ఉష్ణోగ్రతలకు, వరిలో కాండం తొలుచు పురుగు ఆశించడానికి అనుకూలం. దీనిని గమనించినట్లైతే, నివారణకు, వర్షాలు తగ్గిన తరువాత, 2 గ్రా. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు అల్వాల నవీన్. తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలి

**- పార్లమెంటులో సమగ్ర చట్టం చేయాలి - ప్రజలకు ఇచ్చిన ఆరుగారంటీల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి - రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి - నష్టపోయిన రైతులను ఆదుకోవాలి - బిఆర్ఎస్ జిల్లా నాయకులు మండలమాజీ యూత్ అధ్యక్షులు బండి రమేష్**



**తొలి అక్షరం/నరసింహుల పేట, సెప్టెంబర్ 24:** రైతుల పండించిన పంటకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పించడంతోపాటు, పార్లమెంటులో సమగ్ర చట్టం చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు మండల మాజీ యూత్ అధ్యక్షులు బండి రమేష్ అన్నారు తొలి అక్షరముతో మంగళవారం ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక రైతుల పట్ల వివక్ష చూపుతుందని అన్నారు. రెండు సంవత్సరాల నుంచి దేశం నడిబొడ్డున రైతులు ఉద్యమాలు చేస్తున్నప్పటికీ, రైతుల మీద అక్రమ కేసులు పెట్టడం తప్ప రైతుల యొక్క సమస్యలు పరిశీలించడంలో మోడీ విఫలమయ్యారని అన్నారు. కేంద్ర బడ్జెట్లో రైతాంగానికి తగిన బడ్జెట్ కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి గతంలో కంటే ఈసారి బడ్జెట్లో రూ.19వేల కోట్లు తగ్గించారని కూలీల పట్ల కూడా మోడీ, ఎన్డీఏ ప్రభుత్వం ఈ రకంగా వ్యవహరించడం బాధాకరం అన్నారు .రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని, ప్రజలకు ఇచ్చిన ఆరు గారంటీలను అమలు చేయాలని, పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీని చేయాలని, రైతుల ఖాతాల్లో వెంటనే రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# హక్కుల సాధనకై కృషి చేస్తా..!!

**- డి. ఎం.జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్..**



**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్ 24:** డిజిటల్ మీడియా జర్నలిస్టు హక్కుల సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తానని డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ అన్నారు.మంగళ వారం మండల కేంద్రములో తొలి అక్షరం ప్రతినిధితో మాట్లాడుతూ,డిజిటల్ మీడియా రంగం దూసుకుపోతున్న తరుణంలో రాష్ట్ర స్థాయిలో నాకు ఈ పదవి అప్పగించడం బాధ్యత స్వీకరించడం జరిగిందని,డిజిటల్ మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలు అవిస్మృతంగాఉన్నాయని వాటిని సానుకూలంగా పరిష్కరించే దిశగా సంఘ బాధ్యులతో ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు.రానున్న రోజుల్లో డిజిటల్ మీడియా రంగంమే ముందుండేలా తాను సాయి శక్తుల కృషి చేస్తానని,డిజిటల్ మీడియా జర్నలిస్టుల హక్కుల సాధనక్షై ప్రతి ఒక్కరూ ఉద్యమించే సమయం ఆసన్నమైందన్నారు.మహబూబాబాద్ జిల్లాలో డిజిటల్ ఛానల్" మానుకోట టైమ్స్" ప్రారంభించి జిల్లా ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కథనాలు ప్రచారం చేస్తున్న ముందుకు సాగుతున్న తరుణంలో నన్ను గుర్తించి డిజిటల్ మీడియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించినందుకు డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ వ్యవస్థాపకులు ముతేష్,రాష్ట్ర అధ్యక్షులు కే.రాజేంద్ర ప్రసాద్,జాతీయ నాయకులు చందా శ్రీనివాస్ లకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.**అశోక్ నియామకం పట్ల హర్షం..** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నైనాల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బొడ్డు అశోక్ ను తెలంగాణ డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల మండల సీనియర్ జర్నలిస్టులు హర్ష వ్యక్తం చేశారు. అశోక్ 2 దశాబ్దాలకు పైగా వివిధ డిజిటల్ మీడియా రంగంలో ఆయన చేసిన సేవలను గుర్తించి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అశోక్ ను నియమించడం మానుకోట జిల్లాకు దక్కిన గౌరవమని,ఈ సందర్భంగాఅభినందించారు. హర్షంవ్యక్తంచేసిన వారిలో మండల సీనియర్ జర్నలిస్టులు పొరండ్ల లక్ష్మయ్య,మద్ది వెంకటేశ్వర్లు.గొల్లపల్లి విజయ్ బాబు,మస్కపురి కుమార స్వామి, జగన్ ,చీకటి జగదీశ్,క్రాంతి,వివేక్ శ్రీధర్ లు తదితరులు వ్యక్తం చేశారు.

# మండల ఐ.ఎన్.టి.యు సి.అధ్యక్ష కార్యదర్శులుగా "నాగయ్య,లక్పతి"







**తొలిఅక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్24:** కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐ ఎన్ టి యూసి గా నెల్లి కుదురు మండల కేంద్రమునకు చెందిన ఆకుల నాగయ్య. శ్రీరామగిరి గ్రామానికి చెందిన అంగోతు లక్పతి లుగా జిల్లా ఐ ఎన్ టియుసి అధ్యక్షులు రాంశెట్టి వీరేందర్ నియామక ఉత్తర్వులు జారీచేశారు.మంగళ వారం మండల కేంద్రములోని స్థానిక విశ్రాంతి భవనంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఈమేరకు నియామక ఉత్తర్వులను మాజీ జడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు రత్నపురపు యాకయ్య నేతృత్వంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనుబంధ సంఘంలు రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ముఖ్య భూమిక పోషించే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యుసి మండల అధ్యక్షా కార్యదర్శులు మాట్లాడుతూ మా నియమాఖానికి స సహకరించి జిల్లా అధ్యక్షులు రాంశెట్టి వీరేందర్ ,ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్,జిల్లా పార్టీ అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మానుకోట పట్టణ శాఖ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య,మాజీ జడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల యాదవరెడ్డి,లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ వరిపెల్లి పూర్ణ చందర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులి వెంకన్న,వరిపెల్లి ఉప్పలయ్య, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు ఆకుల నర్సయ్య,నాయకులు హెచ్ రవి ,రంగస్వామ్మి బత్తిని మల్లయ్య ,వరిపెల్లి లక్ష్మయ్య, ఎస్కే అజహర్ అలి , మస్కపురి జన్నయ్య,ఆకులసోమయ్య.తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన నల్లబెల్లం, పట్టిక పట్టివేత..

**- 22 క్వి, నల్ల బెల్లం,2 క్వి, పట్టిక**

**- ఇద్దరిపై కేసు నమోదు: ఎస్సై చిర్ర రమేష్ బాబు**

**తొలి అక్షరం/ నెల్లికుదురు,సెప్టెంబర్ 24:** నిషేధిత గుడుంభాను తయారు చేయడానికి ఉపయోగించే అక్రమంగా నిల్వచేసిన పట్టిక నల్లా బెల్లంను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఎస్సై చిర్ర రమేష్ బాబు కథనం ప్రకారం మండలం లోని జామ తండా గ్రామ శివారు శంకర్ నాయక్ కాలనీ తండా లో అక్రమంగా నిల్వ చేసిన నల్ల బెల్లం పట్టికను పక్కా సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించారు.ఈ మేరకు అవు లేగా తండాకు చెందిన గూగులోతు నరేశ్ నల్లగుట్ట తండా చెందిన బాణోత్ బాలు,ఇరువురు నిందితులు చిత్తూర్ నుండి నల్ల బెల్లం కొనుగోలుఅక్రమంగా నిల్వ చేసిన నల్ల బెల్లం,పట్టికను హైదరాబాద్ ఉంటున్న గూగులోత్ సుమన్ ఇంటిలో దాచి పెట్టగా రైడ్స్ చేసి 44 బస్తాల నల్ల బెల్లం (22 క్వింటల్స్), 4 బస్తాల పటిక( 2 క్వింటల్స్) సుమారు 2లక్షల 40 వేలు విలువగా నిషేధిత బెల్లం పట్టిక ను స్వాధీనం చేసుకోవడంజరిగిందన్నారు, నిందితులిద్దరిపై పై కేసు నమోదు చేయనైనదన్నారు, ఈ సందర్భంగా ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ ,మండలం లో ఎవరైనా నిషేధిత మారక ద్రవ్యాలనునిల్వ చేసి అమ్మిన రవాణా చేసిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



# సుధీర్ బాబు 'జటాధర'.. మరో క్రేజీ పోస్టర్..

టాలీవుడ్ యంగ్ హీరో సుధీర్ బాబు.. ఇండస్ట్రీలో స్పెషల్ క్రేజ్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. సూపర్ స్టార్ కృష్ణ ఫ్యామిలీ నుంచి వచ్చినా.. తనకంటూ మంచి గుర్తింపు దక్కించుకున్నారు. కమర్షియల్ సినిమాలు చేస్తూనే.. వైవిధ్య కాన్సెప్టులను ఎంచుకుంటూ వరుస చిత్రాల్లో యాక్ట్ చేస్తున్నారు. సినిమా సినిమాకు కొత్తదనం చూపిస్తున్నారు. రీసెంట్ గా హరోం హర మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. సినిమాలో తన యాక్టింగ్ తో మెప్పించిన సుధీర్ బాబు.. యాక్షన్ సీక్వెన్సుల్లో అదరగొట్టి అలరించారు. ఇప్పుడు మా నాన్న సూపర్ హీరో మూవీతో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్నారు సుధీర్ బాబు. అభిలాష్ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. దసరా కానుకగా అక్టోబర్ 11వ తేదీన థియేటర్లలో రిలీజ్ కానుంది. అయితే సుధీర్ బాబు.. చేతిలో జటాధర మూవీ కూడా ఉన్న విషయం తెలిసిందే. ఫాంటసీ కథాంశంతో వెంకట్ కళ్యాణ్ తెరకెక్కిస్తున్నారు. ప్రేరణ అరోరా, శివిన్ నారంగ్, నిఖిల్ నందా, ఉజ్వల్ ఆనంద్ జటాధర సినిమాకు నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే జటాధర ఫస్ట్ లుక్ పోస్టర్ ను మేకర్స్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది. పోస్టర్ లో సుధీర్ బాబు చేతిలో త్రిశూలం పట్టుకుని కనిపించారు. తన సిక్స్ ప్యాక్ తో అలరించారు. సినిమాలో సుధీర్ బాబు పవర్ ఫుల్ గా కనిపించనున్నారని క్లారిటీ వచ్చేసింది. తాజాగా మేకర్స్ మరో అప్డేట్ ఇచ్చారు. సెకెండ్ లుక్ పోస్టర్ ను షేర్ చేశారు. ఇందులో సుధీర్ బాబు.. యమా స్పీడ్ లో బైక్ నడుపుతూ కనిపించారు. రెండు పోస్టర్ల మధ్య ఫుల్ వేరియేషన్ ఉండగా.. ఆడియన్స్ నుంచి అదిరిపోయే రెస్పాన్స్ వస్తోంది. సోషల్ మీడియాలో ఇప్పుడు జటాధర సెకెండ్ లుక్ పోస్టర్.. వైరల్ గా మారింది. మూవీపై అంచనాలు పెరుగుతున్నాయని సినీ ప్రియులు చెబుతున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. యూనిక్ కాన్సెప్ట్ తో సూపర్ నేచురల్ థ్రిల్లర్ గా మూవీ రానున్నట్లు సమాచారం. శివుడి అతీత శక్తులతో సుధీర్ బాబు రోల్ ఉంటుందని వినికిడి. బాలీవుడ్ హీరోయిన్.. ఫిమేల్ లీడ్ రోల్ పోషిస్తుందని టాక్ వినిపిస్తోంది. తెలుగు, హిందీ భాషల్లో.. ఇండియన్ ఫిల్మ్ ఖ్యాతిని పెంచేలా జటాధర సినిమా తీస్తున్నారట. రాబోయే కొన్నేళ్ల పాటు మూవీ అందరికీ గుర్తుండిపోయేలా జటాధర ఉంటుందని మేకర్స్ ఇప్పటికే తెలిపారు. గ్రాండ్ గా రూపొందిస్తున్నారు. వచ్చే ఏడాది రిలీజ్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. మహా శివరాత్రి కానుకగా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. అందుకు తగ్గ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. త్వరలో మరిన్ని అప్డేట్స్ ఇవ్వనున్నారని తెలుస్తోంది. మరి సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న సుధీర్ బాబు.. పాన్ ఇండియా రేంజ్ లో రానున్న జటాధరతో ఎలాంటి విజయం సాధిస్తారో వేచి చూడాలి.





# ఎన్టీఆర్‌ను దృష్టిలో పెట్టుకునే దేవర కథ

## ప్రమోషన్స్‌లో దర్శకుడు కొరటాల శివ



దేవర'రిలీజ్‌కు సిద్ధమవుతున్న వేళ మూవీ టీమ్ ప్రమోషన్స్‌లో జోరు పెంచింది. ఓ వైపు ఇంటర్‌నెట్ లో కొరటాల శివ ఆచార్య , అల్లు అర్జున్ ప్రాజెక్ట్ పై చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఈ విషయాలపై క్లారిటీ ఇచ్చారు. 'ఆచార్య' మూవీ ఫ్లాప్ తో 'దేవర' మూవీ ఎలా ఉండబోతుంది? తారక్‌ని ఎలా హ్యాండిల్ చేయగలడు అనే చర్చ విపరీతంగా జరిగింది. ఒక దశలో ఆచార్య ఫ్లాప్ బాధ్యత ఎవరిది అన్న సందేహాలు కూడా గుప్పుమన్నాయి. దీంతో కొరటాల ఈ చర్చకు ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం చేశాడు. ఆచార్య సినిమా ఫ్లాప్ తనకు దేవర తీసేటప్పుడు ఒత్తిడి కలిగించలేదని, అలాగే అందరికంటే ముందు చిరంజీవి గారే నువ్వు బౌన్స్ బ్యాక్ అవుతావు శివ అనే మెసేజ్ చేశారని అన్నారు. అంతేకాకుండా దేవరకు ముందు అల్లు అర్జున్‌తో అనుకున్న ప్రాజెక్ట్ ఇది కాదని క్లారిటీ ఇచ్చారు. కాగా, మొన్నటి వరకు అల్లు అర్జున్‌తో షెల్వ్ అయిన ప్రాజెక్ట్ దేవరనే అనే ఊహాగానాలు నడిచిన విషయం తెలిసిందే. దేవర మూవీని రెండు పార్ట్ లుగా తీయడానికే కథే కారణమన్నారు. కేవలం స్టోరీ నేరేట్ చేయడానికి 4 గంటల సమయం పట్టిందని చెప్పుకొచ్చారు. దేవర కథ కేవలం ఎన్టీఆర్‌ను దృష్టిలో పెట్టుకుఇన తయారు చేసిందని కూడా వివరించారు.

# నెపో కిడ్స్‌ని రేసులో వెనక్కి నెట్టిన బోల్డ్ బ్యూటీ



బాలీవుడ్‌లో పాపులర్ కథానాయికలతో పోటీపడుతూ రేసులో నిలదొక్కుకోవాలంటే నేటితరం కథానాయికలు ఎలాంటి ప్రణాళికలతో ఉండాలి?.. దీనికి పక్కా సమాధానం జాన్వీకపూర్ ప్లానింగ్. సాటి నెపో కిడ్స్ అయిన సారా అలీఖాన్, అనన్య పాండే కంటే జాన్వీ తెలివిగా పావులు కదుపుతోంది. ఓవైపు బాలీవుడ్‌లో నటిస్తూనే, మరోవైపు సౌత్‌లో అగ్ర హీరోల సరసన అవకాశాలు అందుకుంటోంది. నటన పరంగా, డ్యాన్సుల పరంగా జాన్వీ కపూర్ తనదైన ముద్ర వేస్తోంది. బహుశా శ్రీదేవి నటవారసురాలిగా ఈ బ్యూటీకి ఉన్న క్రేజ్ కూడా అదనంగా సహకరిస్తోంది. అయితే నటవారసులు కానివాళ్లు ఇలాంటి చోట నిలదొక్కుకునేదెలా? అంటే... ఇప్పుడు అందరి కళ్లకు కనిపిస్తున్న బ్యూటీ త్రిప్తి దిమ్రీ. ఈ భామ ఔట్ సైడర్‌గా బాలీవుడ్‌లో ప్రవేశించినా కానీ వేగంగా ఎదిగేస్తోంది. ఇటీవల వరుసగా క్రేజీ సీక్వెల్ సినిమాల్లో నటిస్తూ బిజీ బిజీగా ఉంది. ఓవైపు బోల్డ్ పాత్రల్లో నటిస్తూ కావాల్సిన విజయాలను ఖాతాలో వేసుకున్న త్రిప్తి ఇటీవల యూత్‌ని ఆకర్షించే మరిన్ని చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. నేటితరంలో అత్యంత బిజీయెస్ట్ కథానాయికగా త్రిప్తి దూసుకెళుతోంది. అంతేకాదు ఇతర భామలతో పోలిస్తే పారితోషికాన్ని కూడా అమాంతం పెంచేసింది ఈ బ్యూటీ.ఇటీవల చాలామంది అగ్ర కథానాయికలు వరుసగా పెళ్లిళ్లతో సెటిలైపోవడం కూడా ఈతరం భామలకు కలిసొస్తోంది. ఇప్పుడు అలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ త్రిప్తీ మరింతగా బిజీ అయిపోతోంది. జాన్వీ, సారా, అనన్య, కియరా లాంటి నేటితరం కాంపిటీటర్స్ తో పోలిస్తే తన ఎంపికలు చాలా డిఫరెంట్ అని కూడా నిరూపిస్తోంది. ఆ ముగ్గురు భామలతో పోలిస్తే త్రిప్తీ దిమ్రీ డిఫరెంట్ జానర్ లను టచ్ చేస్తోంది. రష్మిక మందన్న లాంటి సౌత్ బ్యూటీ పోటీబరిలో ఉన్నా కానీ, త్రిప్తి దిమ్రీకి అది అడ్డంకి కాదు అనడంలో సందేహం లేదు. ఇక ఇమేజ్ సమస్య లేకపోవడం కూడా తనకు పెద్ద ప్లస్ అవుతోంది. చాలామందితో పోలిస్తే సాంప్రదాయక పాత్రల్లో కాకుండా పూర్తిగా బోల్డ్ టచ్ ఉన్న పాత్రలను త్రిప్తి ఎంపిక చేసుకోవడం ప్లస్ గా మారుతోంది. బుల్బుల్ - ఖలా వంటి తొలి చిత్రాలలో మంచి నటన కనబరిచిన త్రిప్తి ఇంతలోనే యానిమల్ - బాడ్ న్యూజ్‌లో గ్లామరస్ పాత్రలతో రక్తి కట్టించింది. తదుపరి భూల్ భులయ్యా 3, ధడక్ 2 వంటి సీక్వెల్ చిత్రాలతో సత్తా చాటుతుందనడంలో సందేహం లేదు. త్వరలో %-%విక్కీ విద్యా కా వో వాలా%-% వీడియోలో కనిపించనుంది.

# పవన్ జీ.. నేనూ మూడు రోజులు దీక్ష చేస్తున్న



తిరుమల లడ్డూ వివాదంపై తమిళ యంగ్ హీరో కార్తీ చేసిన వ్యాఖ్యలపై ఆయన అన్న, హీరో సూర్య స్పందించారు. ఇటీవల ఒక ఆడియో రిలీజ్ ఫంక్షన్ లో కార్తీ చేసిన వ్యాఖ్యలపై తాను విచారం వ్యక్తం చేస్తున్నానని సూర్య 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.కార్తీ చేసిన వ్యాఖ్యలకు ఆయన క్షమాపణలు కోరారు. కార్తీ చేసిన వ్యాఖ్యలకు పరిహారంగా తాను మూడు రోజుల పాటు దీక్ష చేయబోతున్నానని తెలిపారు. తన ట్వీట్ ను పవన్ కళ్యాణ్ కు ట్యాగ్ చేశారు. మంగళవారం ఉదయం ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో తిరుమల లడ్డూ వివాదంపై స్పందించారు. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా ప్రకాశ్ రాజ్ సహా ఇతర నటులు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. సెక్యులరిజం ముసుగులో సనాతన ధర్మానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. పవన్ కళ్యాణ్ ఈ వ్యాఖ్యలు చేసిన కొద్ది సేపటికే కార్తీ 'ఎక్స్' వేదికగా స్పందించి తన వ్యాఖ్యలకు క్షమాపణలు కోరారు. ఆయన అన్న, హీరో సూర్య తాను మూడు రోజుల దీక్ష చేయబోతున్నట్టు ప్రకటించారు. మరోవైపు పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను ప్రకాశ్ రాజ్ తప్పుబట్టారు. తన ట్వీట్ ను ఆయన సరిగా అర్థం చేసుకోలేదని, ఇండియాకు తిరిగి రాగానే తాను చేసిన వ్యాఖ్యలకు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు.

# సందీప్ కిషన్.. కొత్త ట్యాగ్ ?

టాలీవుడ్ లో టాలెంటెడ్ యాక్టర్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న నటుడు సందీప్ కిషన్. 'ప్రస్థానం' సినిమాతో నటుడిగా కెరియర్ స్టార్ట్ చేసిన సందీప్ కిషన్ 'రొటీన్ లవ్ స్టోరీ' మూవీతో సోలో హీరోగా మారాడు. అక్కడి నుంచి గ్యాప్ లేకుండా మూవీస్ చేస్తున్నాడు. అయితే సందీప్ కిషన్ కెరియర్ లో చెప్పుకోదగ్గ కమర్షియల్ సక్సెస్ అంటే 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' మాత్రమే. కొన్ని సినిమాలు పర్వాలేదనే టాక్ వరకే ఆగిపోయాయి. అయితే నటుడిగా సందీప్ కిషన్ ప్రతి సినిమాలో తన బెస్ట్ పెర్ఫార్మెన్స్ మాత్రం ఇస్తూనే ఉన్నాడు. డిఫరెంట్ కథలని ఎంచుకుంటూ మూవీస్ చేస్తున్నాడు. చివరిగా తెలుగులో 'ఊరు పేరు భైరవకోన' మూవీతో సందీప్ కిషన్ ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ఈ సినిమా ఎబౌవ్ ఏవరేజ్ గా నిలిచింది. ఈ ఏడాది తమిళ్ మూవీ 'రాయన్' లో ధనుష్ తమ్ముడిగా నెగిటివ్ టచ్ ఉన్న పాత్రలో నటించి మెప్పించాడు. ఇదిలా ఉంటే సందీప్ కిషన్ ప్రస్తుతం త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో కమర్షియల్ ఎంటర్టైనర్ చేస్తున్నారు. తాజాగా ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ అయ్యింది. 'మజాకా' అనే టైటిల్ ని ఈ సినిమాకి పెట్టారు. ఇక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, సందీప్ కిషన్ కూడా ఇంగ్లీష్ లో న్యూమరాలజీ కలిసొచ్చే విధంగా తన పేరు మార్చుకున్నాడు. మరో వైపు పేరు ముందు పీపుల్స్ స్టార్ అని ట్యాగ్ లైన్ యాడ్ చేసుకున్నాడు. ఈ ట్యాగ్ గతంలో ఆర్ నారాయణమూర్తికి ఉండేది. అతను ఎక్కువగా ప్రజల సమస్యలు, పోరాటాల నేపథ్యంలో సినిమాలు చేశారు. ఈ కారణంగా ఆర్ నారాయణమూర్తికి పీపుల్స్ స్టార్ అనే బిరుదు వచ్చింది. ఆ బిరుదుకి ఆర్ నారాయణమూర్తి పూర్తిగా న్యాయం చేశాడు. చ అయితే ఎక్కువగా కమర్షియల్ జోనర్ లో సినిమాలు చేసే సందీప్ కిషన్ కి పీపుల్స్ స్టార్ అనే ట్యాగ్ లైన్ ఎంత వరకు యాప్ట్ అవుతుందనేది చెప్పలేం. పబ్లిక్ ని ఎంటర్టైన్ చేస్తాడనే కోణంలో సందీప్ కిషన్ కి పీపుల్స్ స్టార్ అనే బిరుదు ఏమైనా ఇచ్చారా అనేది తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా సందీప్ కిషన్ పీపుల్స్ స్టార్ అనే ట్యాగ్ లైన్ పెట్టుకోవడంపై ప్రస్తుతం సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. యంగ్ హీరోలు చాలామంది తమ పేరుకి ముందు ఏదో ఒక స్టార్ కలిసొచ్చే విధంగా ట్యాగ్ లైన్స్ పెట్టుకుంటున్నారు. అందుకే సందీప్ కిషన్ కూడా దీనిని ఫాలో అయినట్లు టాక్ వినిపిస్తోంది.

